పాఠ్య ప్రణాళిక

- ఉపాధ్యాయుని పేరు : **కె. సురేష్**
- విషయము : సాంఘిక శాస్త్రము
- తరగతి : ౮ వ తరగతి
- పాఠ్యాంశము : 6.16 స్త్రీ, పురుష సమానత్వ దిశగా పయనం
- పాఠశాల పేరు : జి. ప. ఉ. పాఠశాల (బాలురు), శ్రీకాళహస్తి
- తేది : నవంబరు
- కాలం : 40 నిమిషాలు
- పీరియడ్లు : 06

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
1	ప్రారంభం	**మొత్తం తరగతి కృత్యం:-** "స్త్రీ, పురుష సమానత్వ దిశగా పయనం" అనే పాఠ్యాంశం ఆధారంగా ఆలోచింప చేసే ప్రశ్నలు అడుగుతాను. 1. మీ కుటుంబంలో ఎంతమంది సభ్యులున్నారు? 2. అందులో స్త్రీలు ఎంతమంది? పురుషులు ఎంతమంది? 3. మీ కుటుంబంలో ఆన్ని పనులు అందరూ సమానంగా చేస్తున్నారా? 4. అన్ని సందర్భాలలో ఆడపిల్లన్ని, మగ పిల్లలతో సమానంగా చూస్తున్నారా? పై ప్రశ్నలకు పిల్లలు చెప్పే సమాధానాలను నల్లబల్లపై వ్రాసి చెప్పబోయే పాఠ్యాంశాన్ని "స్త్రీ, పురుష సమానత్వ దిశగా పయనం" అని నల్లబల్లపై రాస్తాను. ఈ రోజు మనం "స్త్రీ, పురుష సమానత్వ దిశగా పయనం" గురించి తెలుసుకుందాము.	పరిశీలన 	టీచర్ ప్లానర్
	ముఖ్యాంశాలు: భావనలు	ప్రస్తుత పీరియడ్ పథకములోని ముఖ్యాంశాలు: భావనలు: ☑ అమ్మాయిలు సహజంగా ఇలాగే ఉంటారా? నీ ఆలోచన ఏమిటి? - అమ్మాయిలు – అబ్బాయిల పెంపకంలో ఉన్న అసమానతలు - కొద్దిమంది అమ్మాయిలు – కొద్ది మంది స్త్రీలు - ఆంధ్రప్రదేశ్ లో 6 సంవత్సరాల లోపు బాల బాలికల సంఖ్యను చూపే పట్టిక - విద్యలో వివక్షత - ఆస్తుల పంపకంలో వివక్షత – ఉద్యోగావకాశాలు - మనదేశ రాజధాని అయిన ఢిల్లీలోని ఒక ఇంట్లో పనిచేసే మాలిని అనే ఆమె ఏమి చెప్తుందంటే. . . - గుర్తింపులేని స్త్రీ శ్రమ - స్త్రీలు ఇళ్లలో ఎంతో పనిని గుర్తింపు లేకుండా చేస్తున్నారు.	అట్లాసు గ్లోబు మ్యాపులు చార్టులు ప్రాజెక్టులు ఇతర సంబంధ సాధనాలు	పాఠ్యపుస్తకములు ప్రామాణిక గ్రంథాలు వార్తా పత్రికలు స్క్రాప్ బుక్స్ జీవిత చరిత్రలు ఇతర గ్రంథాలు

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
2	విషయ అవగాహన కోసం కృత్యాలు	తరగతిలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా జట్లు చేస్తాను. ఒక జట్టులో 4లేదా 5 మంది ఉండేలా చూస్తాను. ఒక్కొక్క జట్టుకూ ఒక్కొక్క చర్చనీయాంశము కేటాయిస్తాను. [చ ర్చ ని యాం శా లు] ~ అమ్మాయిలు సహజంగా ఇలాగే ఉంటారా? ~ అమ్మాయిలు-అబ్బాయిల పెంపకంలో ఉన్న అసమానతలు ~ ఉన్నత స్థాయిలో గల మహిళలు ~ ఆంధ్రప్రదేశ్ లో 6 సంవత్సరాల లోపు బాల బాలికలు ~ విద్యలో వివక్షత ~ ఆస్తుల పంపకంలో వివక్షత ~ ఉద్యోగావకాశాలు ~ గుర్తింపులేని స్త్రీ శ్రమ. భావనలను నల్లబల్లపై రాయాలి. తరువాత ఎంపిక చేసిన ఈ విషయాలను (భావనలను) జట్లలో చర్చింప చేసి వారియొక్క వ్యక్తిగత నోట్ పుస్తకాలలో, ఈ ముఖ్యాంశాలకు చెందిన ప్రశ్నలను, వాటికి సమాధానాలను రాసుకొని జట్లవారీగా ప్రదర్శించాలి. జట్లవారీగా చెప్పిన సమాధానాలను నల్లబల్లపై రాసి, కీలక ప్రశ్నలకు విద్యార్థులు చెప్పిన సమాధానాలను పోల్చాలి. వివరించాలి.	పరిశీలన 	టీచర్ ప్లానర్
3	సాధ్యాంశాన్ని చదవడం - ప్రశ్నించడం ప్రతిస్పందించడం	○ విద్యార్థులు అందురూ వ్యక్తిగతంగా క్షుణ్ణంగా చదవమని చెప్పి అర్థంకాని పదాలను నోట్ పుస్తకంలో రాసుకోమనాలి. తరువాత వారు వ్రాసుకున్న కష్టమైన అర్థంకాని పదాలను విద్యార్థులచే చెప్పించే ప్రయత్నం చేయాలి, పిల్లలు చెప్పిన సమాధానం సరికాకపోతే వివరించాలి. ✸ పట్టికను తరగతిలోని విద్యార్థులందరూ పూర్తి చేసిన తర్వాత, ఎక్కువమంది విద్యార్థుల అభిప్రాయాల్ని వాళ్ల టీచరు నల్లబల్లమీద రాయాలి. ✸ ఇప్పుడు ప్రతి ఒక్క లక్షణాన్ని కూలంకషంగా చర్చించి ఎక్కువ మంది అభిప్రాయాలను నిర్ధారించి దాన్ని ఉదాహరణలతో చర్చించాలి. ✸ మీ ఇంట్లో మీ అమ్మ, అక్క, చెల్లెలు, వదిన మొదలగు వాళ్ళంతా చేసే పనులను ఒక పట్టికగా తయారుచేయగలరా. వాళ్ళు ఎప్పుడు నిద్ర లేస్తారో, ఎప్పుడు భోజనం చేస్తారో, ఎప్పుడు భోజనం చేస్తారో, ఎప్పుడు విశ్రాంతి తీసుకుంటారో, ఎప్పుడు నిద్రపోతున్నారో పట్టికలో రాయండి. ✸ ఇంట్లో పనిచేసే స్త్రీలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఎలా పొందగలరో తరగతి గదిలో చర్చించండి.	జట్టుపని  	పిల్లల డైరీ

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
4	సమకాలీన అంశాలపై ప్రశ్నించడం-ప్రశ్నించడం	ప్రస్తుతం మన పాఠ్యాంశానికి సంబంధించిన సమకాలీన అంశాలపై అనుబంధ ప్రశ్నలు పిల్లలచేత అడగ నివ్వాలి. లేదా ఈ సామర్థ్యాన్ని విద్యార్థులలో సాధించడానికి కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వివరిస్తాను. చర్చిస్తాను. అవి సమకాలీన అంశాలను ప్రతిబింబించాలి. • తరతరాల నుండి మహిళల జీవితాలలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. అయితే ఇప్పటికీ కూడా ప్రభుత్వం, సామాజిక సంస్థలు ఇంకనూ పట్టించుకోవలిసిన అంశాలు ఏమేమి ఉన్నాయి? • అమ్మాయిలను అబ్బాయిలకంటే ఎందుకు తేడాగా చూస్తున్నారు? ఆడపిల్లలు ఇండ్లలో ఎలాంటి వివక్షను ఎదుర్కొంటున్నారో ఒక పట్టికను తయారు చేయగలరా? • అమ్మాయిలు, అబ్బాయిలు పెంపకంలో ఎందుకు భేదం చూపుతున్నారు? స్త్రీలే ఇలా ఎందుకు బాధలు పడుతున్నారు. ఎందుకు ఇలా జరుగుతోందని నువ్వు భావిస్తున్నావు? • మీరు చదువుకొనే పాఠశాలల్లో అమ్మాయిలు కాని, అబ్బాయిలు కాని వివక్షకు గురయ్యే అంశాల జాబితాను తయారుచేయండి. • మీరున్న ప్రాంతం, గ్రామంలో ఎంత మంది బాలికలు ఈ సంవత్సరం బడి మానేశారో తెలపండి.	జట్టు కృత్యాలు 	పిల్లల డైరీ
5	విషయావగాహన సమాచార నైపుణ్యాలు	పాఠ్యాంశమునందు వివిధ పేరాలను చదివించి వాటిపై ప్రశ్నించి విషయావగాహనను పరీక్షించడం. విద్యార్థులను జట్టుగా చేసి "మీ అభ్యసనను మెరుగుపరుచుకోండి." అనే అంశం క్రింద విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నలపై చర్చింప చేయాలి. ¤ ఈ కింది విషయాల్లో అమాయిలను, అబ్బాయిలను ఎలా పరిగణిస్తున్నారో తరగతిలో చర్చ జరిపి ఆయా విషయాలు ఎంత వరకు నిజమో తెలుసుకోండి. ¤ ఆడపిల్ల పని భారాన్ని తగ్గించి చదువుకోవడానికి ఎటువంటి చర్యలు ఉపయోగపడతాయో చర్చించండి. ¤ అబ్బాయిల్ని వాళ్ళ స్నేహితులతో బయటికి వెళ్లి ఆడుకోటానికి, అందరితో కలిసి తిరగటానికి స్వేచ్ఛనిస్తారు. అమాయిల్ని ఇంట్లోనే ఉంచి ఇంటి పనులు చేయడానికి ప్రోత్సహిస్తారు. ¤ అబ్బాయిలకు ఆడుకోవటానికి తుపాకులు, కార్లు, లారీలు లాంటి బొమ్మలు ఇచ్చి ప్రోత్సహిస్తారు. అమాయిలకేమో వంటకు, ఇంటికి సంబంధించిన ఆట బొమ్మలు ఇచ్చి ఆడుకోమంటారు.	జట్టు కృత్యాలు 	సంఘటన రచన పిల్లల డైరీ

సురేష్ శ్రీకాళహస్తి - 9441775926

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
6	పట వైపుణ్యాలు - ప్రాజెక్టు పని ప్రశంస - సమీక్షణ	**విద్యార్థులను జట్లుగా చేసి జట్లలో గుర్తింపచేయడం, చర్చింపచేయడం.** ▪ పాలంలో పనిచేస్తున్న రైతుల చిత్రపటాన్ని కింద ఇచ్చిన ఖాళీ స్థలంలో గీయండి. గీసిన తరవాత మీ ఉపాధ్యాయులకు చూపించండి. ▪ నీకు తెలిసిన పనివాళ్ళను గురించి చర్చించి వాళ్ళను ఇంటివాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలేమిటో, వాళ్ళు ఎంత సంపాదిస్తున్నారో తెలుసుకోండి. ▪ మాలిని లాంటి వాళ్ళు రోజంతా కష్టపడ్డా రూ. 100/- కూడా ఎందువల్ల సంపాదించలేకపోతున్నారు. ▪ సాధారణంగా స్త్రీలు చేపట్టే ఇతర వృత్తులు ఏమిటి? మీ తరగతి గదిలో చర్చించి వాళ్ళ స్థితి గతుల్ని తెలుసుకుందాం. ▪ మీ ప్రాంతంలో స్త్రీలకు, పురుషులకు ఎంత కూలి వస్తుందో తెలుసుకోండి. కూలిలో తేడా ఎంత? పురుషులకంటే స్త్రీలు ఎంత తక్కువ పొందుతున్నారు. ఈ తేడా ఎందుకుందో ఆలోచించండి. ▪మీ పాఠశాల రికార్డుల ప్రకారం ఎంతమంది అమ్మాయిలు 1, 5, 8, 10, 12 తరగతుల్లో చేరుతున్నారు? ఈ సమాచారం ఎక్కువ మంది అబ్బాయిలే అమ్మాయిలకంటే పాఠశాల విద్యను పూర్తిచేయగలుతున్నారనే విషయాన్ని సమర్థిస్తుందా? ▪ముఖ్యమైన వార్తాపత్రికలు చూసి పురుషులు చేసే వృత్తులలోకి ప్రవేశించి పేరుపొందిన స్త్రీల జీవిత గాథలను, వాళ్ళు ఎదుర్కొన్న సవాళ్ళను వాటిని అధిగమించిన తీరును చూపిస్తూ ఆల్బమ్ తయారుచేయండి.	**పరిశీలన** 	**పిల్లల ప్రాజెక్టులు**
7	మైండ్ మ్యాపింగ్	ఇలా విద్యార్థులు తాము నేర్చుకున్న భావనలకు సంబంధించిన మైండ్ మ్యాపింగ్ ద్వారా స్వయంగా పరీక్షించుకుంటారు. నల్లబల్లపై విద్యార్థులచే చేయిస్తాను. అలాగే విషయావగాహన, సమాచార వైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, పట వైపుణ్యాలు, ప్రాజెక్టుపని, ప్రశంసకు సంబంధించిన ప్రశ్నలు పిల్లల నోట్ బుక్స్ లో వ్రాయిస్తాను. **వ.సం — లక్షణం — ఆడవారు — మగవారు — ఇద్దరివీ** 1. ధైర్యం – దూకుడుతో పోరాడడం 2. విజ్ఞత – గణితం, సామాన్య శాస్త్రంలో ప్రతిభ 3. చిత్రాలు వేయడం, నృత్యం, సంగీతం-విద్యావిషయం 4. సాధన – అభ్యసనములో ప్రతిభ 5. దృఢత్వం – పని చేయడంలో ప్రతిభ 6. ఏడుపు మొదలు పెట్టడం, విచక్షణ లేని కోపము 7. సిగ్గు – బయటకు రావటానికి ఇష్టపడకపోవుట 8. మాటకారితనం – గలగలా మాట్లాడుతూ ఉండడం 9. గుంభనంగా ఉండటం – తక్కువ మాటమ్ నిశబ్దం 10. ప్రేమ – జబ్బుపడినవాళ్ళను సాకడం, పిల్లల సంరక్షణ 11. కండలుతేరి పొడవుగా– క్రీడలలో ప్రతిభ	**పరిశీలన** 	**పిల్లల నోటుపుస్తకాలు**

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
8	సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతి నమోదు	పాఠం పూర్తి అయిన వెంటనే విద్యా ప్రమాణాల ఆధారంగా విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తాను. పిల్లల స్థాయిని రిజిష్టర్ లో నమోదు చేస్తాను. స్థాయిని బట్టి 'సి' గ్రూపు వారికి తగిన కృత్యాలు తిరిగి కల్పించి 'ఎ' గ్రూపుకు వచ్చేటట్లు చూస్తాను. ¤ అబ్బాయిలను పరుగెత్తటానికీ, చెట్లెక్కటానికీ, పాకటానికీ అనుకూలంగా ఉండే దుస్తుల్ని ధరించమంటారు. శరీరమంతనూ కప్పివేస్తూ – నడవటానికి కాని, పరుగెత్తటానికి కాని వీలులేని దుస్తులను అమాయిలచేత ధరింపజేస్తారు. ¤ అబ్బాయిలు ఇతర ప్రాంతాలకువెళ్ళి చదువుకోడానికి ప్రోత్సహిస్తారు. అమ్మాయిలను పంపరు. ఎందుచేత? ¤ అబ్బాయిలతో పోల్చినపుడు చాలా తక్కువమంది అమ్మాయిలు మాత్రమే పెద్ద చదువులు చదువుతున్నారు. ¤ అబ్బాయిలు వాళ్ళకు నచ్చిన వృత్తిలో స్థిరపడటానికి ప్రణాళికలను రూపొందిస్తారు. అమ్మాయిలు మాత్రం పెళ్లిచేసుకొని స్థిరపడాలని పెద్దవాళ్ళు కోరుకుంటారు. ¤ మీ పరిసరప్రాంతాల్లో లింగవివక్ష పై మీరు గమనించిన దానిని చర్చించండి? వివక్షతను రూపుమాపడానికి మీరిచ్చే సూచనలు ఏవి?	నమోదు పత్రాలు సం. బాలురు బాలికలు 1991 1000 975 2001 1000 961 2011 1000 943	పిల్లల నోట్ పుస్తకాలు

కీలక పదాలు







1. పక్షపాతం (Bais) :- ఒకరిని ఎక్కువగాను, ఇంకొకరిని తక్కువగాను చూడడం.
2. లింగవివక్ష :- స్త్రీలను తక్కువగా చూడడం.
3. అసమానత :- ఆడ, మగ పిల్లల్ని సమానంగా చూడక పోవడం
4. ఇంటిపని :- వంట, పాత్రలు శుభ్రం చేయడం, ఇల్లు ఊడ్చడం, పిల్లల పెంపకం మొదలగునవి.
5. ఉపాధి :- జీవనం సాగించుటకు ఏదో ఒక వృత్తిని చేపట్టడం.
6. అక్షరాస్యత :- ఏదైనా ఒక భాషను చదవడం, రాయడం.
7. ఆస్తి హక్కు :- తల్లిదండ్రుల ఆస్తులపై పిల్లలకు గల హక్కు.
8. లింగనిష్పత్తి :- ప్రతి వెయ్యి మంది పురుషులకు గల స్త్రీలు.

సురేష్ శ్రీకాకుళపు - 9441775926